# బంద్




కార్డు కథ!
పత్రికలో అచ్చయిన శ్రీ సి.ఎన్. చంద్రశేఖర్
మొదటి కథ ఇది!

"బావగారికి...

సత్యం వ్రాయునది!

నా చెల్లెలు- అనగా మీ భార్య లత యీరోజు మధ్యాహ్నం రెండు గంటలకు మగపిల్లవాడిని ప్రసవించి స్వర్గస్తురాలయింది.

నొప్పులు మొదలైన దగ్గర్నుంచీ మీ గురించే అడుగుతూ ఉండింది.

మీకోసం మీ ఊరి పోస్టాఫీసుకు ఫోన్ చేస్తే లైన్ దొరకలేదు. టెలిగ్రామ్ కూడా యిచ్చాము. మనిషిని పంపుదామనుకున్నా 'బంద్' కారణాన వాహనాలు లేవు.

మీరు వచ్చివుంటే చెల్లాయి బ్రతికి వుండేదేమో... అని నాకిప్పటికీ అనిపిస్తూ వుంది. అయిదు గంటలకు బంద్ పూర్తి కాగానే మావూరి అబ్బాయిచే యీ ఉత్తరం పంపుతున్నాను. వెంటనే బయలుదేరి రాగలరు.

ఇట్లు
మీ బావ
సత్యం"

ఉత్తరం చదివి, "లతా!" అని కుప్పకూలిపోయాడు విశ్వం.

'బంద్ విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా తను ఊరి పోస్టాఫీసుకు తానే తన అనుచరులతో కలసి నిప్పు పెట్టాడు. అందుకే తనకు ఫోన్ రాలేదు. టెలిగ్రామ్ అందలేదు. తన లతను తానే చంపుకున్నాడు...'

'ప్రభుత్వపు ఆస్తి ప్రజల ఆస్తి కూడా!' అని మొదటిసారి తెలుసుకున్నాడు విశ్వం.

●

'మయూరి' వారపత్రిక ... 8 సెప్టెంబర్' 1991